రాగం :
తాళం :

రచన : డా॥ బాలాంత్రపు రజనీకాంతరావు
సంగీతం : డా॥ మహాభాష్యం చిత్తరంజన్
గానం : డా॥ మహాభాష్యం చిత్తరంజన్

# 152. మరుగుపడిందొక మహీధరం

ప॥ మరుగుపడిందొక మహీధరం

మరలీ వెలిగే ధరాధరం ॥2॥

పురతాన మనుజ పురోగమనమున

మరుపరానిది మొహెంజదరో ॥2॥

మొహెంజదరో ॥మరుగు॥

చ॥1 సంస్కృతి లత విరియబూసినా

జ్ఞానకాంతి విస్తరించినా ॥2॥

మనుజుని స్వార్థం యుగయుగమ్మున

మహాప్రళయమై ధరిత్రి ముంచె

మరుగుపడిందొక మహీధరం ॥మనుజుని॥ ॥మరుగు॥

చ॥2 మనిషి మనిషి నడుమ గోడలై

తనలు పగలు సెగలు పీడలై ॥2॥

మనుజధర్మ మహావృక్షరాజం

కణుపు కణుపు తొలచివేయగా

మరుగు పడిందొక మహీధరం ॥మనుజ॥ ॥మరుగు॥

చ॥3 సమాజమే ఒక సౌధమ్మై

ప్రతి మానవుండొక స్తంభమ్మై ॥2॥

సమానభారం మోయకుండ

సమభావమ్ములు సమసిపోవగ

మరుగు పడిందొక మహీధరం ॥సమాన॥ ॥మరుగు॥